క్లుప్తంగా

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెండ్లిమర్రి : మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ ఎం.వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

మండలానికి చేరిన ప్లాస్టిక్ డబ్బాలు

సింహాద్రిపురం : స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ వారి ద్వారా సింహాద్రిపురం మండలానికి 14వేల తడి, పొడి చెత్త ప్లాస్టిక్ డబ్బాలు వచ్చాయని ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ డబ్బాలను ఇంటింటా ప్రజలకు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పంపించిందన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేర్వేరు డబ్బాలో వేసి గ్రీన్ అంబాసిడర్ల ద్వారా చెత్త సంపద కేంద్రానికి చేర్చి హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

రైతులతో ఈ-క్రాప్ తప్పనిసరిగా చేయించాలి



వ్యవసాయ అధికారులతో చర్చిస్తున్న ఇన్‌చార్జి ఏడీఏ నరసింహారెడ్డి

పులివెందుల రూరల్ : నియోజకవర్గంలోని రైతులంతో ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేయించాలని ఇన్‌చార్జి ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఐదు మండలాల వ్యవసాయ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్‌బీకేల ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచి వారికి విక్రయించాలన్నారు. ప్రతి వారం ఆర్‌బీకే ఇన్‌చార్జిలతోనూ, టెక్నికల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ అధికారులకు ఇచ్చిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి



డిపోను పరిశీలిస్తున్న జోనల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే ప్రతి ప్రయాణికుడిని సురక్షితంగా గమ్యస్థానాలకు చేరేవిధంగా ఆర్టీసీ కార్మికులు, డ్రైవర్లు తమ విధులను నిర్వహించాలని కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన ఆర్టీసీ డిపో, కార్గో సేవలను పరిశీలించి మాట్లాడారు. ఆర్టీసీ అంటే సురక్షిత మైన ప్రయాణం అన్న నమ్మకం ప్రజలకు కలగాలన్నారు. గ్యారేజీలో పనిచేసే కార్మికులు బస్సులను కండీషన్‌లో ఉంచడంతో పాటు డిపో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రవీన్, తదితరులు పాల్గొన్నారు.

యునాని వైద్యంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు



రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు నసీమున్నిసా

కమలాపురం : అతి పురాతనమైన యునాని వైద్యంతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు ఇస్మాయిల్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కుమ్మర వీధిలో వెలసిన మదరసా-ఏ-షహమీరియా నందు ప్రభుత్వ ఖాజీ సయ్యద్ జాహిద్ హుసేన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన దాదాపు 200 మంది రోగులను ఒంటిమిట్ట యునానీ వైద్యురాలు సయ్యద్ నసీమున్నిసా పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఆయుష్ కమిషనర్, ఆర్‌డీడీ ఆదేశాల మేరకు కమలాపురంలో రెండు రోజుల ఈ శిబిరాలను నిర్వహిస్తామన్నారు. దీర్ఘకాలిక రోగాలకు సైతం వైద్య సేవలు అందిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కరువు జిల్లాగా ప్రకటించాలి

కడప సెవెన్‌రోడ్స్ : జిల్లాను కరువు జాబితాలో చేర్చాలని సీపీఐ నాయకులు శుక్రవారం జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి.చంద్ర మాట్లాడుతూ ఈ యేడు జిల్లాలో వర్షపాత లోటు ఏర్పడిందన్నారు. దీంతో సాధారణ సాగు గణనీయంగా తగ్గిందన్నారు. చాలాచోట్ల పంటలు ఎండిపోయాయని తెలిపారు. గండికోట, వామికొండ, సర్వరాయసాగర్, పైడిపాలెం, చిత్రావతి, బ్రహ్మంసాగర్‌లలో నీటి మట్టాలు చాలా మేరకు తగ్గిపోయాయని వివరించారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలోని ఒక్క మండలాన్ని కూడా కరువు జాబితాలో చేర్చకపోవడం విచారకరమన్నారు.

రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత



వల్లూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి



పులివెందులలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వల్లూరు : వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నదని ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి తెలిపారు. వల్లూరులో శుక్రవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ గాలికి వదిలి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రస్తుతం తిరిగి ప్రజలన మభ్యపెట్టడానికి చంద్రబాబునాయుడు ఆ పార్టీ నేతలు, వారికి అనుకూలమైన మీడియా ప్రయత్నిస్తోందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలతోపాటు మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మనసున్న సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. అలాంటి జగన్‌ను మనం మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గాంధీ సెంటర్‌లో వైఎస్ఆర్‌సీపీ జండాను ఆవిష్కరించారు. మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ గంగయ్య, జేసీఎస్ కన్వీనర్ శంకర్‌రెడ్డి, పార్టీ నేతలు శివకుమార్‌రెడ్డి, కిషోర్‌కుమార్, మురళీమోహన్‌రెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి, సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, కరుణాకర్, ఓబులేసు, శశికుమార్‌రెడ్డి, శివరామిరెడ్డి, ఎంపీడీవో జయశ్రీ, ఈవోపీఆర్‌డీ ప్రసాద్ పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : మన కోసమే కాదు.. మన భవిష్యత్తు తరాల కోసమే జగనన్న తిరిగి సీఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కమలాపురం-2 వ వార్డు సచివాలయంలో మున్సిపల్ చైర్మన్ మార్పురి మేరి అధ్యక్షతన నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సంబటూరు బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఎగురవేశారు. కమలాపురం 2వ వార్డు సచివాలయం పరిధిలో రూ.32.16 కోట్లు ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా చేరిందన్నారు. అలాగే రూ. 3 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు చేశామన్నారు. అలాగే ఎల్లారెడ్డిపల్లెలో మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, సర్పంచ్ రవిశంకర్, ఎంపీపీ గండి భారతి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు సీఎస్ నారాయణరెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, నిఖిల్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : స్థానిక గుంతబజార్, ఎస్‌బీఐ కాలనీల సచివాలయాల పరిధిలో నిర్వహించిన «ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే» కార్యక్రమంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గుంత బజార్ సచివాలయ పరిధిలో రూ.29 కోట్లు, ఎస్‌బీఐ కాలనీ సచివాలయ పరిధిలో రూ.34.84 కోట్లకుపైగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, రామాంజనమ్మ, కొండ్రావు, ఖాదర్‌బాషా, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : ముతుకూరు గ్రామంలో నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయా పథకాలతో లబ్ధిదారుల వివరాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. ఏఓ సోమశేఖరరెడ్డి, హౌజ్‌హౌస్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ మునీర్, సర్పంచ్ గంగాదేవి, ఎంపీటీసీ చంద్రఓబుళరెడ్డి, సచివాలయ కన్వీనర్లు గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గంగులయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మస్తాన్‌రెడ్డి పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ సచివాలయం వద్ద తాలుకా ప్రధాన కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచ్‌లు గంగయ్య, రామసుబ్బారెడ్డిల అధ్యక్షతన నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మళ్లీ పేదలందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరారు. రాష్ట్ర డైరెక్టర్లు రవీంద్రారెడ్డి, శివశంకర్‌రెడ్డి, మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, రమణారెడ్డి, ఎంపీటీసీలు సావిత్రమ్మ, జయశంకర్, విష్ణువర్ధన్‌రెడ్డి, బాల ఎరికల్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని తలపనూరు సచివాలయంలో సర్పంచు శివ మారుతిరెడ్డి ఆధ్యక్షతన నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారన్నారు. పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచు ఈశ్వరయ్య, స్థానిక నాయకులు మురలీధర్‌రెడ్డి, శివప్రసాదురెడ్డి, బార్గవరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని మబ్బుచింతలపల్లె సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డిలు పాల్గొని మాట్లాడారు. 80 శాతం కుటుంబాలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వై ఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుందామన్నారు. ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, కె.కె.కొట్టాల సర్పంచ్ రంగనాథ్, జేసీఎస్ మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : హిమకుంట్ల సచివాలయ పరిధిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, నెడ్‌క్యాప్ డైరెక్టర్ కిశోర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డిలు పాల్గొని నిధుల సమాచార పట్టిక బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, గంగయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు హైటెక్ రవి, సీబీ విజయభాస్కర్‌రెడ్డి, శివానందరెడ్డి, సోమేశ్వరరెడ్డి, వెంకట రమణారెడ్డి, నాగేశ్వరరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, ఆదినారాయణరెడ్డి, రాంనారాయణరెడ్డి పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : మండలంలోని మారెళ్లమడక గ్రామ సచివాలయం ఆవరణలో నిర్వహించిన ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. వలంటీర్లు, గృహసారధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జగనన్న వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు వస్తాయని దీంతో ప్రజలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని ఈ విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, సర్పంచులు నరసింహులు, కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ శాంతమ్మ, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక సచివాలయం-1 పరిధిలోని మైనార్టీ కాలనీ సమీపంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు పాల్గొని మాట్లాడారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను వారు సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్‌ఆర్, మైనార్టీ కన్వీనర్ అన్వర్ బాషా, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ వారిస్, ఎంపీటీసీ సాదిక్ అలీ, జేసీఎస్ మండల కన్వీనర్ ఎర్ర సాని నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని కామసముద్రం సచివాలయ ఆవరణలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి పాల్గొని మాట్లాడారు. మండలంలో సీబీఆర్‌కు 10టీఎంసీల నీటిని నింపారని, లింగాల కుడికాలువ, పీబీసీ కెనాల్‌కు పుష్కలంగా నీరు విడుదల చేయడంతో మండలం సస్యశ్యామలంగా ఉందన్నారు. అనంతరం ప్రభుత్వం అమలు చేసిన ప్రభుత్వ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, సర్పంచ్ వెంకటనాథరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, చిన్నకుడాల సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజులరెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కర్ణా రమేష్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని కోటవీధిలో 17, 18వ వార్డు పరిధి సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం అభివద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్లు బి.నూరిన్నిసా, గౌరీనాథ్, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్..

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మైలవరం మండలంలోని బెస్తవేముల గ్రామంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహాలక్ష్మి, ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మహేశ్వరరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నీలయ్య, మురళి, సుబ్బారెడి, రాజా కులాయప్ప, జంగంరెడ్డి పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని 4వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. రాబోవు ఎన్నికలలో వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కౌన్సిలర్లు నాగిరెడ్డి, మహమ్మద్ ఆలీ, ఎరికలరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, పార్టీ నాయకులు దాసరి వెంకటశివారెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఆర్‌ఓ గంగిరెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.



తొండూరు : ఇనగలూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్ మధురెడ్డి



వేముల : మబ్బుచింతలపల్లెలో జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ



ఎర్రగుంట్ల : కిట్లను అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి



జమ్మలమడుగులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ



చక్రాయపేట : మారెళ్లమడకలో జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ కొండారెడ్డి


రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలి



సామాజిక తనిఖీలో సిబ్బందిని విచారిస్తున్న డ్వామా పీడీ యదుభూషన్ రెడ్డి

వల్లూరు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అన్ని గ్రామాల్లో రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని డ్వామా పీడీ యదుభూషన్‌రెడ్డి తెలిపారు. వల్లూరు మండలంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులకు సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ పని దినాలు కల్పించడానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనులు చేపట్టేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. పని ప్రదేశంలో ప్రతి రోజు తప్పని సరిగా 100 శాతం ఎన్ఎంఎంఎస్ హాజరును అప్‌లోడ్ చేయాలన్నారు. వల్లూరు గ్రామ పంచాయతీలో నిర్వహించిన పనులకు సంబంధించి నేమ్ బోర్డుల విషయమై రూ.10,500 రికవరీ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అడిషనల్ పీడీ నాగరత్నమ్మ, డీపీవోలు వెంకటనారాయణ, యోగాంజనేయరెడ్డి, కమలాపురం ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, అంబుడ్స్‌మెన్ సాంబశివారెడ్డి, డ్వామా క్వాలిటీ కంట్రోల్ అధికారి విజయభాస్కర్, ఎంపీడీవో జయశ్రీ, ఎస్ఆర్‌పీ శ్రీరామమూర్తి, డీఆర్‌పీలు, ఏపీవోలు పార్థ సారధి, సుధారాణి, ఈసీలు అన్నా నాయక్, అంజలి, టీఏలు, ఎఫ్ఏలు, సీవోలు పాల్గొన్నారు.


నిష్కళంక దేశ భక్తుడు నరసింహారెడ్డి



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి

పులివెందుల టౌన్ : భారతదేశ తొలి స్వాతంత్ర్య సమర యోధుడిగా, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంపై సమర శంఖం పూరించి, తెల్లవారి గుండెల్లో నిద్రించిన తెలుగు తేజం ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నిష్కళంక దేశభక్తుడు అని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక వికలాంగుల కమ్యూనిటీ భవన్‌లో రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 217వ జయంత్యుత్సవాలు నిర్వహించారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు వై.సురేంద్రారెడ్డి, వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, ఆర్‌సీడీఎస్ కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణను పటిష్టంగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ జి.శ్రీనివాసులు

జమ్మలమడుగు : రాబోయే అసెంబ్లీ ఎన్నికలు పటిష్టంగా జరిగేందుకు అందరూ కలిసికట్టుగా విధులను నిర్వహించాలని ఆర్డీఓ జి.శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అధికారులు, ఏఈఆర్‌ఓలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో మొత్తం 32 జోన్‌లుగా (రూట్లు) విభజించారన్నారు. 32 జోన్‌ల పరిధిలో 316 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. విధి నిర్వహణలో సక్రమంగా లేని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని ఇప్పటికే జిల్లా కలెక్టర్ హెచ్చరించారన్నారు.

డాక్టర్ నీలవేణికి పురస్కారం

కడప కల్చరల్ : కడప నగరానికి చెందిన రచయిత్రి, అధ్యాపకురాలు డాక్టర్ పెద్దిరెడ్డి నీలవేణి ప్రతిభ పురస్కారానికి ఎంపికయ్యారు. ఒంగోలుకు చెందిన కళామిత్ర మండలి ఆమెకు ఆహ్వానం పంపినట్లు వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి తెలిపారు. తమ సంఘం కార్యవర్గ సభ్యులైన నీలవేణి ఈ పురస్కారం అందుకోవడం ఆమె ప్రతిభ, కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆమె రచయిత్రిగా, పరిశోధకురాలిగా, సాహిత్య కార్యక్రమాల సారథిగా చేసిన కృషికి ఈ పురస్కారం లభించిందని తెలిపారు.

రేపు ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణుల రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. కర్నూలు విశ్వ భారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ వై.జి.హర్షవర్ధన్ రెడ్డి ఉచితంగా షుగర్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. షుగర్ పరీక్షలు చేయించుకోవాలనుకునేవారు పడగడుపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యత

కడప కార్పొరేషన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. కడప నగరంలో శుక్రవారం ఎమ్మెల్యే తన నియోజకవర్గానికి సంబంధించి నలుగురికి రూ. 12 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్.. ఆరోగ్యశ్రీ పథకం అమలు చేసి పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించగా, వైఎస్సార్ తనయుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ పథకాన్ని మరింత బలోపేతం చేసి వేలాది వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు.

విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ జాఫర్ సాధిక్

వేంపల్లె : విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ జాఫర్ సాధిక్ తెలిపారు. శుక్రవారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అభ్యసన అభివృద్ధి కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయన్న దానిపై ఎంఈఓ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకోవడం, రాయడం, అవగాహన చేసుకోవడం, సొంతంగా రాయడం వంటి వాటిని సాధించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. సబ్జెక్టులలో శిక్షణ ఇస్తున్న ఆర్పీలకు సూచనలు చేశారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 స్టాలిన్ ఐజాక్, కోర్సు డైరెక్టర్లు శివమునెమ్మ, నారాయణమ్మ, డీఆర్పీ శ్రీనివాసులు, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి అంబళం పూజ



అయ్యప్పస్వామి అంబళం పూజలో పాల్గొన్న భక్తుల

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని నల్లగొండువారిపల్లె గ్రామంలో శుక్రవారం అయ్యప్పస్వామి అంబళం పూజ గ్రామస్తుల ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. పులివెందుల పరిసర ప్రాంతాలలోని అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి లడ్డూకు వేలం పాట నిర్వహించగా.. పులివెందులకు చెందిన అయ్యప్ప భక్తుడు అమరనాథరెడ్డి రూ.32వేలకు లడ్డూను దక్కించుకున్నాడు. అలాగే అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు. కేరళ వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గురు స్వాములు శ్రీనివాసులు, వెంకట్రామిరెడ్డిలు పాల్గొన్నారు.

మహాలక్ష్మీదేవి అలంకారంలో గౌరిదేవి



వేంపల్లె : స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి ఆలయంలో కార్తీక మాసం మహోత్సవాలలో భాగంగా శుక్రవారం బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళ్లాయప్ప, కటిక చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో గౌరిదేవి అమ్మవారిని మహాలక్ష్మీదేవి అలంకారంలో అలంకరించి అభిషేకం, అర్చనలు తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. శుక్రవారం రాత్రి వేంపల్లెకు చెందిన కవి వరప్రసాద్ వారి కవిస్ డ్యాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బలిజ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు వైద్య శిబిరం

కమలాపురం : పట్టణంలోని వాటర్ ట్యాంక్ వద్ద వెలసిన హజరత్ మహబూబే సుబహానీ జెండా చెట్టు వద్ద యూనాని వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఖాజీ జాహిద్ హుసేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీప ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.